


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 08 జనవరి , 2026 | పేజీలు : 06


## ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి నేటి సమాజానికి స్ఫూర్తి

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గం స్థాయి ఉన్నత పాఠశాలల క్రీడోత్సవాలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. మునుగోడు మాజీ శాసనసభ్యులు, నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుల స్మారకార్థం క్రీడలు నిర్వహించడం సంతోషకరమని, ఆరుట్ల కమలాదేవి తొలి ప్రతిపక్ష మహిళ నాయకురాలని, రెడ్డి మహిళా హాస్టల్లో పెద్దబాలశిక్ష చదివిన కమలాదేవిని వివాహం అయిన తర్వాత మెట్రిక్ వరకు చదివించారని వారన్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకులు ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి శాసనసభ్యులుగా సేవలందించారని వారన్నారు. ఈ సందర్భంగా ఆరుట్ల కమలాదేవి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ఆరుట్ల సుశీలమ్మను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ఎంఈఓ మహాదేవ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, రాష్ట్ర మహిళా చైర్మన్ బండ్రు శోభారాణి, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, తహసిల్దార్ లావణ్య, సీఐ హనుమంతు, వలిగొండ ఎంఈఓ మహాదేవ రెడ్డి, భాస్కర్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, అఖిలపక్ష నాయకులు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, గజరాజు కాశీనాథ్, ఉప్పుల ముత్యాలు, మారుపాక వెంకటేశం, మజ్జిగ నరసయ్య, లోడి వెంకటయ్య, పోతగాని మల్లేశం, నేతాజీ యోజన మండలి, శివాజీ యూత్ అధ్యక్షులు దొంతరబోయిన మురళి, మజ్జిగ నరేష్, ఫౌండేషన్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి వివరించారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ (రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరిస్తూ జిల్లాలోని 7 మున్సిపాలిటీలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామన్నారు. అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితాపై వారు ఇచ్చిన అభ్యంతరాలు స్వీకరించామని, ఓటరు జాబితాలో ఫోటోలు రావాలని కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగారని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## సిపిఐ వందేళ్ల ప్రస్థానంలో ఎనలేని పోరాటాలు

### జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ సభ జయప్రదం చేయండి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ :** సామ్రాజ్యవాద, భూస్వామ్య, పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 8న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్లను దేవరకొండలోని కామ్రేడ్ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ సిపిఐ 1925 డిజెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని అన్నారు. స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మంది ఉరికంబాలు ఎక్కి ప్రాణత్యాగాలు చేసిన వీర చరిత్ర గలది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కొరకు, ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేట్ రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, బీమా రంగం, ఆర్టీసి లాంటి సంస్థలను జాతీయికరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించటంలోనూ, స్టీల్, సిమెంట్, దేశ రక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో సిపిఐ నిర్వహించిన పాత్ర మరువరానిదని అన్నారు. భారత దేశ పార్లమెంటరీ చరిత్రలో ఆనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ దేశ, ఆర్థిక పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఆనాటి కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు భూపేష్‌గుప్తా, హిరేన్ ముఖర్జీ, ఇంద్రజిత్‌గుప్తా లాంటి కమ్యూనిస్టు మేధావులు విలువైన సూచనలు దేశాభివృద్ధికి అందించిన ఘన చరిత్ర సిపిఐదని అన్నారు. తెలంగాణ ప్రాంతం నుండి గెలిచిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంట్‌లోను అసెంబ్లీలోను తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం గళమెత్తిన సంగతి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు, నిధులు, నియామకంలో జరగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు పార్లమెంట్‌లోను, అసెంబ్లీలోను గళమెత్తిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ప్రజా సమస్యలపైన భూ సంస్కరణలు, ఇళ్ల స్థలాలు, పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై ఉద్యమాలు చేపట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. 18న ఖమ్మంలో బహిరంగ సభ ఉంటుందని ఈ భారీ బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి 5లక్షల మంది కామ్రేడ్స్ పాల్గొంటున్నారని దేవరకొండ నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఈ సభకు తరలిరావాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, వెంగలయ్య, యాదయ్య, నాయకులు మైనోద్దీన్, జ్యోతిబస్, శివకుమార్, గోవర్ధన్, లాలయ్య, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## డ్రగ్స్‌తో యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ప్రజాపక్షం/తుంగతుర్తి : మండల పరిధిలో డ్రగ్స్ నిర్మూలనపై కోర్టు సిబ్బంది బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జడ్జి ఎండి గౌస్‌పాషా మాట్లాడుతూ డ్రగ్స్ ఒక విషం లాంటిదని యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేసి వారికి మంచి మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి సంతోషకరమైన జీవితం గడుపాలన్నారు.

## ఏబివిపి రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ రావుల కృష్ణ

ప్రజాపక్షం/పాలకవీడు : ఏబివిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మూసిఒడ్డు సింగారంకు చెందిన డాక్టర్ రావుల కృష్ణ ఎన్నికయ్యారు. శంషాబాద్‌లో జనవరి 3, 4, 5 తేదీలలో జరిగిన ఏబివిపి 44వ రాష్ట్ర మహాసభల్లో ఆయనను నియామకం చేశారు. రావుల కృష్ణ అతి సామాన్య కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఉంటూ దామరచర్లలోని జడ్‌పిహెచ్‌ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ ఆనాటి హాస్టల్స్ స్థితిగతులపై, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు. గ్రామంలో నవభారత యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ రావుల కృష్ణను అభినందిస్తూ గ్రామంలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు సైతం ఆనంద ఉత్సవాలను జరుపుకున్నారు.

## 9న పద్మశాలిభవన్‌లో కౌన్సిలింగ్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సూర్యాపేట జిల్లాలో గల ప్రైవేట్ పారామెడికల్ కళాశాలలో ప్రవేశం పొందుటకు అప్లై చేసుకున్న వారికి ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సూర్యాపేటలోని పద్మశాలిభవన్‌లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సకాలంలో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు.

## విశ్వకర్మ మనుమయలు జీవన అభ్యున్నతికి కృషి

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : విశ్వకర్మ మనుమయలు గ్రామీణ ప్రాంతాల వారికి రాష్ట్రస్థాయిలో సంబంధాలు మెరుగు పరిచి జీవన అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకోజు కృష్ణమాచారి తాటికొండ రమేష్ వెల్లడించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ మనుమయ సంఘం జిల్లా మండల స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ మనమయ సంఘం సభ్యులకు భవన నిర్మాణ కార్డులు జారీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో కురెళ్ళ శ్రీనివాస్ చారి, మల్లేష్ చారి, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ చారి, వీరవెల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## సాధారణ రైతు బిడ్డ డిఆర్‌డిఎల్ డైరెక్టర్‌గా ఎదగడం గర్వకారణం



ప్రజాపక్షం/యాదాద్రి : డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ 17వ డైరెక్టర్‌గా నియమితులైన డా.అంకతి రాజుని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం ఎంపీ చామల మాట్లాడుతూ గతంలో క్షిపణి శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అలంకరించిన ఈ ఉన్నతమైన స్థానంలో నేడు తన నియోజకవర్గ పరిధిలోని వ్యక్తి ఉండటం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని రాజాపేట గ్రామానికి చెందిన ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, దేశ రక్షణ రంగంలో కీలకమైన డిఆర్‌డిఎల్ డైరెక్టర్ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమన్నారు. 'డా.అంకతి రాజు ప్రస్థానం ఎంతో మంది యువతీ, యువకులకు స్ఫూర్తిదాయకం. పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని ఆయన నిరూపించారని కొనియాడారు.

క్షిపణి నమూనా బహుకరణ...

అంతకుముందు, డైరెక్టర్ డా.అంకతి రాజు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎల్ రూపొందించిన ఒక క్షిపణి నమూనాను ఎంపీకి జ్ఞాపికగా బహుకరించారు. అనంతరం డిఆర్‌డిఎల్‌లో జరుగుతున్న క్షిపణి రూపకల్పన, అభివృద్ధి అక్కడి కీలక సాంకేతిక నైపుణ్యాల గురించి వీడియో ప్రజెంటేషన్ ద్వారా ఎంపీకి వివరించారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి

ప్రజాపక్షం/రామన్నపేట : రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.సబిత అన్నారు. రోడ్డు రవాణా భద్రత మాసోత్సవ సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలను సారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సత్యయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రైవింగ్ లేదా కాలినడకన వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వారందరూ చేత ఈ మాసోత్సవాల సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ నుండి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు హర్షవర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, రామన్నపేట తహశీల్దార్ లాల్ బహదూర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన




ప్రజాపక్షం/రామన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా, పిల్లల, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ విభాగం సహకారంతో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ I, యూనిట్ IIల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ బాల్యంలో వివాహాలు అనేక అనర్థాలకు దారితీస్తాయని ఎవరు కూడా బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్ రావు, జెండర్ స్పెషలిస్టులు నిఖిత, భార్గవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీనివాసులు, డాక్టర్ తందు కృష్ణ కౌండిన్య, డాక్టర్ కిషన్, డాక్టర్ రాచమల్ల శ్రీను, అమర్, నరేష్, ఆంజనేయులు, రాధిక పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సురేష్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ గిరిజన ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బానోతు సురేష్ నాయక్ ఏకగ్రీవంగా నియామకమయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఎఫ్ఓ కన్వెన్షన్ కార్యాలయంలో లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు దారావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ గిరిజన ఉపసర్పంచ్‌ల సంఘం యూనియన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు అనిల్ నాయక్, రవితేజ నాయక్, నాగేశ్వరరావు నాయక్, విజయ నాయక్, మోహన్ నాయక్, రాంసింగ్ నాయక్, ఇస్లావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.



## చైనా మాంజాను నిషేధించాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రజల పక్షుల జంతువుల ప్రాణాలను హరిస్తున్న చైనా మాంజాను నిషేధించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా చిన్నపిల్లలు సంతోషంతో గాలిపటలను ఎగరవేస్తూ ఆనందంగా గడిపే పిల్లలు పెద్దలు దానికోసం సాధారణ దారం కాకుండా చైనా మాంజాను వాడటం ప్రమాదకరమని ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జనరల్ స్టోర్‌లను సందర్శించి సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, కొత్త బాబు యాదవ్, నోముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఉండొద్దు

ప్రజాపక్షం/యాదాద్రి : మున్సిపల్ వార్డు ఓటర్ల జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం భువనగిరిలో గల మున్సిపాలిటీని అదనపు కలెక్టర్ సందర్శించి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును పరిశీలించారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు మరియు ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి అర్జీలను స్వీకరించి, అభ్యంతరములను పరిష్కరించాలన్నారు. భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డులు పంపిణీ



ప్రజాపక్షం/రామన్నపేట : హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర సదస్సులో జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారులు జిల్లాలోని వివిధ మండలాల జానపద కళాకారుల సంఘంలో సభ్యులుగా చేరిన జానపద కళాకారులకు జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ చేతుల మీదుగా రవీంద్ర భారతి ప్రాంగణంలో గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారులు ఉపాధ్యక్షురాలు సురపంగ సుగుణ, జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు మహేందర్ పాల్గొన్నారు.

## కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలి



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాలివాహనుల కుమ్మర మఠంలో కొలువై ఉన్న బాల సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఉపాధ్యక్షులు ఏదుకొండల వెంకటేశం ఆదేశాల మేరకు కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేనటువంటి కొలనుపాక గ్రామంలో 22 కులాలకు 22 మఠాలు ఉన్నాయని, అందులో కుమ్మర మఠం ఒకటి అని, ఈ మఠం శిథిలావస్థకు చేరిందని ఎంతో ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, మండల గౌరవ అధ్యక్షుడు గంగాధరి ఇస్తారి, కుమ్మర సంఘం ఆలేర్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు బహూకరణ

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ నారాయణపురం పాఠశాలలో భారత్ భూషణ్ అగర్వాల్ 74వ జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు రాహుల్ అగర్వాల్ విద్యార్థులకు పెన్నులు, బిస్కెట్స్, రూ.10 వేలు పాఠశాల అభివృద్ధికి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవికి అందజేశారు. పూర్వ విద్యాధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## కెటిఆర్‌కు స్వాగతం

**ప్రజాపక్షం/రామన్నపేట** : హైదరాబాద్ నుండి ఖమ్మం వెళుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు చిట్యాల పట్టణ కేంద్రంలోని కనక దుర్గమ్మ ఆలయం వద్ద మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బద్దుల రమేష్ యాదవ్, బైకాని మహేష్, మద్దెపూరి పద్మయ్య, నేరటి రమేష్, మేడి ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు, గోగు యాదయ్య, బదుగు శివ, గోగు రమేష్, మేడి మచ్చగిరి, గుంజ శివ, గుంజ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన గరిక సత్యనారాయణకు బుధవారం గొంగడి కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మోటే లక్ష్మణ్, పెద్ద కురుమ కడగంచి ఎల్లయ్య, సెల్ వో జి, గౌరిగ శేఖర్, మోటే సంతోష్ కుమార్, మోటి శీను, గౌరిగే బీరప్ప, మోటి బీరప్ప, బీరుమల్లు, మోటి బీరయ్య, ముత్యాలు, మిరియాల మహేష్, మోటే గోపాల్, అరిగే బాలరాజు, మోటే నగేష్, లింగస్వామి, బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు




**ప్రజాపక్షం/రామన్నపేట** : క్రీడల్లో యువత రాణించేలా దాతలు ప్రోత్సహించాలని బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత షేక్ చాంద్ అన్నారు. ఇటీవల గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఆర్‌బిఎల్ సెవెన్ హిల్స్ క్రికెట్ టీం సభ్యులకు బుధవారం ఎస్కే చాంద్ టీ షర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బిర్రు వెంకట్, పాండు, ఎండి ఆరిఫ్, నిక్కి, శ్రీశైలం, బత్తుల శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**; మండల పరిధిలోని కేశ్య తండా గ్రామ పంచాయతీలో జోగ్యతండాకు చెందిన రమావత్ వెంకట్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బుధవారం జోగ్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ తిరుపతి మృతుడి భార్య సునితకు రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు.



# రోడ్డు భద్రతపై క్యాబ్ డ్రైవర్లకు అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా క్యాబ్ డ్రైవర్లకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో క్యాబ్ డ్రైవర్లు, విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటి సభ్యులతో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ రోజూ అనేక మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయాల్సిన బాధ్యత కలిగి ఉన్నందున తప్పక ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాల ఫిట్‌నెస్‌పై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని సూచించారు.




రోడ్డు ప్రమాదాల నివారణలో క్యాబ్ డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా క్యాబ్ డ్రైవర్లలో బాధ్యతాయుత డ్రైవింగ్‌పై చైతన్యం కలిగించడమే లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటి సభ్యులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామానికి కొండముచ్చు బహుకరణ



**ప్రజాపక్షం/మునగాల:** గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయాబ్రాంతులకు గురవుతున్నారు. దీంతో స్పందించిన కోదాడ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నర్రా యల్లారెడ్డి దంపతులు బుధవారం ముకుందాపురం గ్రామానికి కొండముచ్చును బహుకరించారు. ఈ సందర్భంగా యల్లారెడ్డి మాట్లాడుతూ కోతులు ఎక్కువగా ఉండటంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నిసార్లు కోతులను పంపించిన మళ్లి వస్తుండటంతో గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో కొండముచ్చు ఉన్నట్లయితే కోతులు రాకుండా ఉంటాయని అందుకే కొండముచ్చును గ్రామ పంచాయతీకి బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్రా శ్రీనివాస రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాజేష్, మాజీ ఎంపిటిసి బొళ్ల వెంకటరెడ్డి, పెద్ద లక్ష్మణ్, నలబోలు శ్రీనివాస రెడ్డి, తుమ్మల శ్రీను, జూలు నాగార్జున, గుండు వెంకన్న పాల్గొన్నారు.

# బండి చేజారితే బతుకు నరకమే

**ప్రజాపక్షం/మోతె :** బండి చేజారితే బతుకు నరకమే అంటూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎంత చెప్పిన వినకపోవడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. బండైన, కారు, లారీ, ట్రాక్టర్, బస్సు వాహనం ఏదైనా నియమాలు పాటించి రోడ్లపై ప్రయాణం చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువ. రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నిత్యం కండ్ల ముందు జరిగే సంఘటనలు అనేకం చూస్తూ దెబ్బలు తగిలి గాయాలైన వారిని, ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయా కుటుంబాలను కష్టనష్టాలను చూస్తున్నారు. ఇరు కుటుంబాల జీవన పరిస్థితిని భార్య బిడ్డలు కుటుంబ యజమాని లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఘటనలు మనకు తెలిసినా బంధువులలో నేటికి మనకు విధితమే. అయినా మారని మనుషులు ప్రయాణంలో జాగ్రత్తలు పాటించకుండా అలసత్వమును ఏమనాలో అర్థంకావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పండుగ, పెండ్లీ, చావు, దశదినకర్మలు మరే ఆపద ఆనందం అయినా మర్యాద కోసం మంచితనం కోసం మందుతోనే సకల సమస్యలకు పరిష్కారం అనే రీతిగా వచ్చిన ఇంటి తావును మర్చి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మర్చి, శక్తిని మించి అవసరాలు వదిలి ఫుల్లుగా మందు కొట్టి చిందులు వేసి తప్పతాగి తారు రోడ్డు పై విచక్షణ కోల్పోయిన వాహనదారులు సక్రమంగా వచ్చే వారిని అడ్డదారిలో వచ్చి అతివేగంతో ఢీకొట్టి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి. వారి కుటుంబం వీధినపడి తెలిసిన కొందరు బంధువులు, మరికొందరు రాజకీయ నాయకులు, తోటి స్నేహితులు తలాకొంత వేసి కార్యక్రమాలు చేసి వదిలేస్తే తతంగం పూర్తి అవుతుంది. ఎవరికి వారుగా మానసిక పరివర్తన రాకుండా మార్పు జరగదు.

## కాంగ్రెస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆయన హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజీగౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడికాటి నర్సయ్య, మాజీ ఎంపిటిసి సందీప్, గుండు అశోక్, వెంకటేశ్వర్లు, లింగేశ్వర రావు పాల్గొన్నారు.



## రోడ్డు నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్ లు అన్నారు. బుధవారం పట్టణ పరిధి గుడిబండ రోడ్డులోని మైహోం ఎస్టేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత మాసోత్సవాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, వేగం పరిమితి దాటోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రావు, ముత్యాలు, హెచ్ఆర్ ప్రవీణ్, బాటు, బాబురావు, రాజ, వివిధ విభాగాల మేనేజర్లు, ఉద్యోగులు, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.





## సిపిఐ సీనియర్ నాయకుడి మృతి

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాళులు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్టకు చెం దిన సిపిఐ సీనియర్ నాయకులు గోదా సత్యనారాయణ (పెంటయ్య) మంగళవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని గుండ్లపల్లిలో బుధవారం సత్యనారాయణ పార్థివ దేహానికి సందర్శించి విప్ నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోదా శ్రీరాములు సోదరుడైన సత్యనారాయణ, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని విప్ గుర్తు చేసుకున్నారు. ఆయన హఠాన్మరణం పార్టీకి, ఈ ప్రాంతానికి తీరని లోటన్నారు. గోద సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని విప్ ప్రార్థించారు. ప్రభుత్వ విప్ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలన ఆటవస్తువులు బహుకరణ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని లక్ష్మీ దేవికాల్వ ప్రాథమిక పాఠశాలకు 6వ వార్డు సభ్యురాలు కేసారపు సునిత ఆంజనేయులు అల్లుడు కూతురు కోనేటి ప్రదీప్ మనూష రూ.లక్ష వ్యయంతో పిల్లలకు చలన ఆట వస్తువులు జారుడుబల్ల, తులాభారం, రింగురాట్నం, ఊయల, పాఠశాలలో ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి దాత మనూష ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిలతో కలసి బుధవారం ఆట వస్తువులను ప్రారంభించారు. పాఠశాలలో సర్పంచ్ రమాదేవి, దాత మనూష, ఉపసర్పంచ్ కంబాల వీరయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, వార్డు సభ్యులు పొన్నాల లక్ష్మీ పాల్గొన్నారు.

## కోదాడ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కొత్త గురవయ్య

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కోదాడ మండల సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 16 గ్రామాల సర్పంచుల ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ కొత్త గురవయ్యను ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం తోటి సర్పంచులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్సకాని భవాని, డి బాబ్జి నాయక్, పోలంపల్లి కుటుంబరావు, కాసాని సంధ్య, బాదావత్ హాజీనాయక్, గంగిరెడ్డి తులిశమ్మ, రావుల భవాని, బాణావత్ ఝాన్సీ, గువ్వల శిరీష, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఆర్మ్‌డ్ డిఎస్‌పిని అభినందించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉద్యోగుల ప్రతిభ అవార్డు ప్రకటించడం జరిగింది. సూర్యాపేట జిల్లా పోలీస్ ఆర్మ్‌డ్ విభాగం నందు పనిచేస్తున్న డిఎస్‌పి నరసింహ చారికి పోలీసు సేవా పతకం లభించింది. జిల్లా ఎస్‌పి కె నరసింహను బుధవారం ఆయన మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోటో,వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండల స్థాయి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎండి గౌస్,ప్రధాన కార్యదర్శిగా దేశగాని వేణు కుమార్,కోశాధికారిగా కొండేటి శ్రీని వాస్,ఉపాధ్యక్షుడిగా కొండ జానయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా రాచకొండ వెంకన్న గౌడ్ ఎన్నికయ్యారు. మండలానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు హాజరై నూతన కార్యవర్గాన్నిఅభినందించారు

## పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అర్వపల్లి :** పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్లు పిఆర్‌టియు అధ్యక్షులు ఉల్లందుల సైదులు, ప్రధాన కార్యదర్శి జలగం పురుషోత్తం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ఎంఇఓ బాలు నా యక్, కె ప్రభాకర్, వి శ్రీదేవిలు ఆవిష్కరణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె శివశంకర్, డి యల్లయ్య, జి శంకర్, రమేష్, దయాకర్, సైదులు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చైనా మాంజా లభ్యం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట గ్రామానికి చెందిన కావేటి సతీష్ తండ్రి బాలనరసింహ ఇంటి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిషేధిత చైనా మాంజాను కలిగి ఉన్నాడన్న తగిన సమాచా రంతో స్థానిక ఎస్సై ఆదేశానుసారం పోలీస్ సిబ్బంది తనిఖీ చేయగా పది బండిల్స్ చైనా మాంజా దొరకగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.నాగ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చైనా మాంజా అమ్మడం కానీ నిల్వ ఉంచడం నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్‌పి శ్రీనివాస్‌రావు

**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందం పేట మండలం బుధవారం దేవరకొండ డిఎస్పి శ్రీని వాస్ రావు పోలవరం మండల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది పనితీరును ఎస్ఐ లోకేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డు లను పరిశీలించి మారుమూల గ్రామాల నుండి వచ్చే వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచిం చారు. చందంపేట మండల పరిధిలోని కెజిబివి పాఠ శాలలో విద్యార్థులకు డిఎస్పి శ్రీనివాస్‌రావు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలేపల్లి పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేని వారికి హెల్మెట్ ధరింప జేయడం జరిగింది. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.




## దివ్యాంగ క్రీడాకారులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్రంలోని దివ్యాంగ క్రీడా కారులకు జీవో నెంబర్ 74 ప్రకారం రెండు శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని అంతర్జా తీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గరిడేప ల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న గ్రూప్1,2,3,4,, ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో జీవో నెంబర్ 74 ప్రకారం దివ్యాంగ క్రీడాకారులకు కేటాయించాల్సిన రెండు శాతం రిజర్వేషన్లు ఇప్పటి వరకు అమలులోకి రాక పోవడం అన్యాయమన్నారు. పారా స్పోర్ట్స్ పాలసి అమలు కాకపోవడం వల్ల అంతర్జాతీయ, జాతీయ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన అనేక మంది దివ్యాంగ క్రీడాకారులు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 2023 సంవత్సరంలో హైకోర్టు జీవో నెంబర్ 74 ప్రకారం స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్‌ను చేర్చి రెండు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకర మని విమర్శించారు.

## ద్రావణాలు-కషాయాల తయారీపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు కెవికె గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ వివిధ పంటల్లో వాడాల్సిన సేంద్రియ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం, వాటి వినియోగ పద్ధతులపై రైతు లకు ప్రాయోగిక శిక్షణ అందించారు. సేంద్రియ వ్యవసాయంలో ద్రావణాలు పంటల పెరుగుదలకు, పురుగు, రోగ నియంత్రణకు ఎంతో ఉపయోగకర మని ఆయన వివరించారు. అనంతరం రిటైర్డ్ శాస్త్ర వేత్త బి. లవకుమార్ సేంద్రియ వ్యవసాయంలో సమగ్ర వ్యవసాయ పద్ధతులు, పంటలతో పాటు పశు పోషణ, సహజ వనరుల వినియోగం ద్వారా రైతుల ఆదాయం ఎలా పెంచుకోవచ్చో వివరించారు. డాక్టర్ పి.అక్షిత్‌సాయి ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అమ లు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు వాటిని పొం దేందుకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె గడ్డి పల్లి శాస్త్రవేత్త లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## భూసార పరిరక్షణపై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** వ్యవసాయ శాఖ యాదగిరిగుట్ట డివిజన్ సహాయ సంచాలకులు శాంతినిర్మల ఆధ్వర్యంలో తుర్కపల్లి మోడల్ స్కూల్‌లో మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష గురించి 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమంలో పిల్లలకు భూసార పరిరక్షణ గురించి అవగాహనా కల్పించటం జరిగిం దని, భూసార పరీక్షల ప్రాముఖ్యత వివరించటం జరిగిందని, ఎంపిక చేయబడ్డ విద్యార్థులకు మట్టి నమూనా తీయడం, రిజిస్ట్రే షన్, సాంపిల్స్‌ను ప్రయోగశాలలో విశ్లేషణ చేసి సాయిల్ హెల్త్ కార్డు జనరేట్ చేయడంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, టీచర్స్, ఏఈఓలు జెస్సి తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల సహకారంతోనే గ్రామాభివృద్ధి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా తుర్కపల్లి మండలంలోని గుజ్జువాని కుంట తండాలో బుధవారం గ్రామసభలో నిర్వహించారు. ఈ సభలో గ్రామ సర్పంచ్ గూగులోతు ధూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఎన్ని కైన నూతన గ్రామపంచాయతీ పాల కవర్గానికి, ఇటు గ్రామ ప్రజలకు గ్రామస్థాయి అధికారులు అందించే సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్య మైతుందని తెలిపారు. మారుమూల ప్రాంతం, ఇన్ని రోజులుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని ప్రాంతమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్ దిరావత్ సునీత లింగ నాయక్, వార్డు సభ్యులు హోలియా నాయక్, గుగు లోత్ చందు నాయక్, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలరాజుకు చోటు



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం లోని కొత్తతండా గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యుడు బాలరాజు వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. ఒక ఉపాధ్యాయుడిగా బోధనా విధానాల విశ్లేషకుడిగా, కాంపిటేటివ్, పుస్తకాల రచయి తగా నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల పట్ల అవగాహన కల్పిస్తు న్నారు. తెలంగాణ ఎడ్యూకేషన్ ఐటీ షాట్ ఛానల్ ద్వార విషయ వివరణ చేస్తున్నారు బాలరాజు. ఇటీవల ఢిల్లిలో జరిగిన జాతీయ విద్యా సదస్సులోనూ గుంటూరులో జరిగిన యూనివర్సిటి ప్రొఫె సర్ల నేషనల్ సెమినార్‌లోను పాల్గొని విద్యా దృక్పతాలు, జాతీయ విద్యా విధానాలు, నూతన పోకడలపై ప్రసంగించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విద్యార్థులు గ్రామస్థుల అభిమానం పొందుతూనే విద్యా వ్యవస్థలో స్ఫూర్తి దాయకమైన సేవలందిస్తున్న ఉపాధ్యా యుడు బాలరాజు ఈ ఘనత సాధించడం పట్ల మండల విద్యాధి కారి గోప్యానాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సదానంద రావు, కాంప్లెక్స్ సెక్రటరీ రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు అయో ధ్యతో పాటు గ్రామస్థులు అభినందించారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని మాజీ సింగిల్‌విండో చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జంగాల కాలనీకి చెందిన పర్వతం సైదమ్మ, సిరిశాల రత్నమ్మలకు ప్రభుత్వం నుండి మంజూరి అయిన ఒక్కొక్కరికి రూ.1లక్ష116ల కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాను సారం తహశీల్దార్ శ్రీకాంత్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామా అభిషేక్ రెడ్డి, తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ జిడి వీరస్వామి, మాజీ మిల్క్ సొసైటీ చైర్మన్ గుడిపెల్లి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొనతం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూర్ మండలం ముత్తిరెడ్డి గూడెంలో ఇటీవల మరణించిన బొడిగె యాదగిరి కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె ముంతల సంతోష్, సీని యర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, బొడిగె బిక్షపతి, ఒర్సు యాదగిరి, పంతుల రవీందర్, గుర్రాల రామకృష్ణ, పంతుల భూపాల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, ప్రధాన కార్యదర్శి దేవరాజు సిద్ధిరాములు, కంచర్ల మధు, బొడిగె బిక్షపతి, కాటిక స్వామి, మంచాల బాబు, శనిగరం రఘుపతి, పైళ్ల నర్సింహ్మా రెడ్డి, కుంటుబ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.





## వేగంగా మార్కెట్ రోడ్డు పనులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి లోని మార్కెట్ రోడ్డు అభివృద్ధి పనులు శరవేగంగా కొన సాగుతున్నాయి. ఎమ్మెల్యే వేముల వీరేశం సూచనల మేరకు చేపట్టిన ఈ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పరిశీలించి, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక అభివృద్ధికి పునరావాస పథకం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పునరావాస పథకం ప్రారంభించిందని సీడీపీవో రేళల మమత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయం, వ్యాపారం, సేవారంగాల్లో రుణాలు తీసుకోని సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు. పథకం వల్ల ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవ ప్రధమైన జీవితం గడపవచ్చని అన్నారు. ఈనెల 12లోపు ఉపాధి పథకం కింద జిల్లా దివ్యాంగ సంక్షేమ కార్యాలయంలో దర ఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దివ్యాంగులు కూడా ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఆమె వెంట బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, సూపర్ వైజర్లు నాగమణి, రాధిక, నజీమాబేగం, లీలాకుమారి, హేమదేవి, నిహారిక, వాణి, పద్మలు ఉన్నారు.

## మునిసిపాలిటీలో పోటీకి సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** మునిసిపాలిటిలో పోటీకి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బిజెపి మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో జరిగింది. వస్కుల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేం దర్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, సిని యర్ నాయకులు శేఖర్, వెంకటేష్, సురేష్, నర్సింహా, భాస్కర్, సహదేవ్, వెంకన్న, శంకర్, పోలగోని గణేష్ గౌడ్, శివగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన బుధ వారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథు లుగా గ్రామ సర్పంచ్ సోమల్ల వెంకటేష్ హాజరై మాట్లా డుతూ సమాజంలో మనకు చదువే తగిన గుర్తింపు తీసుకొస్తుందని, చదువును మించిన ఆస్తి లేదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపట్ల జాగ్రత్త వహించాలని, పిల్లలు ఉపాధ్యాయుల సలహాల ప్రకారం చదువుకొని ముందుకు సాగాలని సూచిం చారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షు రాలు సోమల్ల కల్పన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయ కుడు నల్లమోతు సిద్దార్థ అన్నారు. బుధవారం పట్ట ణంలోని 27వ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రేబెల్లి రోహిత్ తోపాటు మరో 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మోతు సిద్దార్థ సమక్షంలో పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లా డారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కార్య కర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపిం చుకోవాలన్నారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్



రెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, లింగంపల్లి చిరం జీవి, ఎండి.షోయబ్, పునాటి లక్ష్మీ నారాయణ, కోల రామస్వామి, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, యర్రమళ్ల దినేష్, దొనేటి సైదులు, వినోద్, శ్రీనాద్, శ్రీనివాస్, బాచి, మీసాల జగదీష్, ఏసు, నరేష్,స్వాతి, ప్రదీప్, కృష్ణ ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామన్నపేట :** పిఆర్‌టియుటిఎస్ రామ న్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవి ష్కరణ మండల విద్యాధికారిణి శ్రీమతి గవ్వజ్యోతి ఆధ్వర్యంలో బుధవారం రామన్నపేట మండల వన రుల కేంద్రంలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పిఆ ర్‌టియుటిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సమ న్వయ కమిటీ చైర్మన్ భీమిడి ఉపేందర్ జీ ముఖ్యఅతి థిగా హాజరై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధి కోల్పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల పెండింగ్ డిఏలు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యూటేషన్ బకాయిలు మరియు సర్వీస్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే



చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ చొక్కారపు విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మీద ఒత్తిడి తగ్గించా లని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కరాచారి, శ్రీనివాసరావు, మండల బాధ్యులు అబ్దుల్ ఖయ్యాం, లింగస్వామి, మణి, సీనియర్ సభ్యులు వెంకటేశం, ఆనంద్, మహేష్, అజీజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్య ప్రదర్శనకు బడుగు నిఖిత ఎంపిక



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది టూర్‌లో భాగంగా త్వరలో ఏర్పాటు చేసే సమావేశంలో రాష్ట్రపతి ముందు తన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించేందుకు పోచం పల్లికి చెందిన కుమారి బడుగు నిఖితకు అవకాశం దక్కినట్లు తండ్రి బడుగు శివశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్‌లో జరుగుతున్న రిహార్సల్స్ కార్యక్రమంలో ఆమె ప్రద ర్శించిన అద్భుతమైన కూచిపూడి నృత్య కేళి విన్యా సాన్ని ప్రత్యక్షంగా ఢిల్లీ నుంచి రాష్ట్రపతి అధికార ఘనం చూసి ప్రశంసిస్తూ కొనియాడుతూ అవకాశం ఇస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపినట్లు ఆయన తెలి పారు. గతంలో కళాకారిణి కుమారి నిఖిత అనేక వేదికల పైన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే.

## ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా సాయికుమార్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని పలు గుల మైసమ్మ ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన ఉప సర్పంచ్‌ల ఫోరం ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా గొల్లగూడెం ఉప సర్పంచ్ బబ్బూరి సాయికుమార్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా మండల ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ లోకనాయక్(నాగాయపల్లి), వంకర ప్రసాద్(రుస్తాపురం), ఉప సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి శివరాము లు(ఇబ్రహీంపురం), కార్యదర్శిగా లావూరి సుమన్ నాయక్(రాంపూర్), కోశాధికారిగా తాటికొండ నర సింహులు (వీరారెడ్డిపల్లి), సహాయ కార్యదర్శిగా గుగు లోతు ఇస్మాయిల్(బీల్యతండా), కొండబోయిన శ్రీశై లం(గోపాలపురం), రావుల లతమహేష్(పల్లెపహా డ్)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్య క్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ఉపసర్పంచ్‌లకు బబ్బూరి సాయికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## నాంపల్లిని రెవెన్యూ డివిజన్ హామీ మాట తప్పిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నాంపల్లి:** పాత తాలూకానాం పల్లి మండల కేంద్రంని రెవెన్యూ డివిజన్‌గా చేసి బస్‌డిపో ఏర్పాటు చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు. ఉమ్మడి జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగా లలో అభివృద్ధి చెందాలంటే రెవెన్యూ డివి జన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసిన పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెవిన్యూ డివిజన్‌గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో సిగ్గుచేటు అన్నారు.అన్ని అర్హతలు ఉన్న నాంపల్లిని రెవిన్యూ డివిజన్ ప్రకటించి నాంపల్లి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల మళ్లీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామ న్నారు.



## ఆదర్శలో మాక్ పార్లమెంట్

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కలాశాల మండల కేంద్రంలో ఎస్‌ఎస్‌సి విద్యార్థులు మాక్ పార్ల మెంట్ నిర్వహించారు.స్పీకర్‌గా రామావత్ చతుర్యా,భారత ప్రధా నిగా జంపాలా వినయ్,హోం శాఖ మంత్రిగా సిరికొండ గణేష్,ప్రతి పక్ష నాయకుడిగా గ్యార జగదీశ్, ఇతర సభ్యులు పార్లమెంట్ శీతా కాల సమావేశాల్లో పాల్గొన్నారు.కేంద్రమంత్రులుగామహేశ్వరి, గిరిజ లక్ష్మి, లిఖిత, తేజశ్రీ ఆయా హోదాలలో చాలా చక్కగా రాణించారు.స్పీకర్ గా వ్యవహరించిన చాతుర్య చాకచక్యంగా వ్యవహరించి సభను కొనసాగించారు. ప్రిన్సిపాల్ వి వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో గ్రామపంచాయతీ గ్రామసభ

**ప్రజాపక్షం/నాంపల్లి:** గ్రామంలోని ప్రజలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే స్పందించి సమస్యలను పరిష్క రించడంలో ముందుంటామని సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు అన్నారు. మండలంలోని వడ్డేపల్లి మొట్టమొదటి గ్రామ సభ బుధ వారం జరిగింది. సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి వీధిలైట్ల,రోడ్ల గురించి,పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల కోరిన సమస్య పరిష్కారం చేస్తామన్నారు.గ్రామంలో వాటర్ సమస్య,బజార్లలో ఇరువైపులా కంపచెట్లు తొలగింపు,డ్రైనేజీ సమస్య లేకూండ చేస్తాం అన్నారు. ఈ గ్రామ సభలో గ్రామపంచా యతీ కార్యదర్శి శివకుమార్,గ్రామ ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'పిల్లి' జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామ రాజు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బిసి సంఘం,యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గొల్లగూడ ప్రభుత్వ హాస్పెటల్‌లో పెషేంట్‌లకు అల్పాహారం, పండ్లు,బ్రేడ్ ప్యాకెట్లు పంపిణి చేశారు. పట్టణంలోని అక్కలయిగూడెం నందు గల వారి క్యాంప్ కార్యా లయం వద్ద అభిమానుల సమక్షంలో బాణసంచా కాల్చి,హరిత హారం కార్యక్రమం నిర్వహించి కేక్ కటింగ్,రక్తధాన శిబిరం నిర్వ హించచారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు మున్సి పల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్,మాజీ కౌన్సిలర్‌లు గుర్రం వెంకన్న, మొరిశెట్టి నాగశ్వర్ రావు,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్య క్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఉన్నారు.

## కుక్కల దాడిలో మేకలు మృత్యువాత

**ప్రజాపక్షం/హాలియా:** కుక్కల దాడిలో 13 మేకలు మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు బాధి తుడు ఆవుల సైదులు తెలిపిన ప్రకారం బుధవారం ఉదయం తన పశువుల పాకలో గొర్రెలను, మేకలు ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలో ఉన్న కొన్ని కుక్కలు పశువుల పాక వద్దకు వచ్చి మేకలపై దాడి చేసినట్లు చెప్పారు. ఈ కుక్కల దాడిలో 13 మేకలు మృత్యువాత పడగా మరో ఎనిమిది మేకలు తీవ్రంగా గాయ పడినట్లు తెలిపారు. మృతి చెందిన మేకల ఖరీదు సుమారు లక్ష రూపాయలు పైనే ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మికంగా జరిగిన ఈ సంఘటన రైతు సైదులును తీవ్రంగా నష్ట పరిచింది. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువ పై పలువురుపై దాడి చేస్తున్నాయని వీటిని కట్టడి చేయాలని బాధిత రైతు తెలిపారు.



# చికెన్ ధరలు పైపైకి...



కొనలేకపోతున్న మాంసపు ప్రియులు..

పెరిగిన ధరలతో గిరాకి లేక వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు..

ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణం..

రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశాలు..



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : రోజురోజుకు చికెన్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో మాంసపు ప్రియులు ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితిలో పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేది కోడి మాంసమే గత రెండు నెలలుగా చికెన్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. క్రిస్మస్,నూతన సంవత్సర,సంక్రాంతి,వేడుకలతో చికెన్‌కి మరింత డిమాండ్ పెరిగింది.ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ.300 నుంచి రూ.320 వరకు కొనసాగుతుంది ఇక మునుముందు కూడా చికెన్ ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని చికెన్ షాప్ నిర్వాహకులు పేర్కొంటున్నారు. కోళ్ల ఉత్పత్తి తగ్గడం,మేత ధరల భారం,ఇతర ప్రాంతాలకు ఎగుమతులు పెరగడం వంటి కారణాలతో చికెన్, గుడ్ల ధరలు గణనీయంగా పెరిగి సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ధరలు మరింత పెరుగనున్నాయని వార్తలు వెలువడుతున్నాయి.క్రిస్మస్,న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా చికెన్‌కు డిమాండ్ భారీగా పెరిగింది.గతంలో బర్డ్‌ఫ్లూ వంటి వ్యాధుల కారణంగా కోళ్ల మరణాలు పెరగడం ఉత్పత్తిపై ప్రభావం చూపింది.కోళ్లకు పెట్టే మేత మొక్కజొన్న, సోయా ధరలు పెరగడంతో నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో చికెన్ ధరలు కూడా పెంచుతున్నారు. అదే విధంగా ఇతర ప్రాంతాలకు చికెన్ ఎగుమతులు పెరగడం స్థానిక మార్కెట్‌లో కొరతకు దారితీసిందని పలువురు నిర్వాహకులు పేర్కొంటున్నారు.జనవరి మొదటి వారంలో చికెన్ ధరలు కిలో రూ.320కి చేరడంతో ప్రజలు చికెన్ కొనడం తగ్గించారని గత రెండు నెలలుగా గిరాకులు లేక వర్కర్లకు వేతనాలు ఇవ్వలేక,షాప్ కిరాయిలు కూడా కట్టలేని పరిస్థితి నెలకొన్నదని చికెన్ సెంటర్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య ప్రజలకు, మాంసాహార ప్రియులకు ఇబ్బంది కలిగిస్తోంది.ఈచికెన్ ధరలు ఎప్పుడు తగ్గుతాయి అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**ధరలు పెరగడంతో గిరాకి తగ్గింది**
**నిర్వాకులు కట్లకుంట్ల శ్రీశైలం**



గత రెండు నెలలుగా చికెన్ ధరలు పెరుగుదల పెరిగిపోవడంతో గిరాకీలు లేక అప్పుల పాలు అవుతున్నామని నల్లగొండ పట్టణానికి చెందిన శివ తిరుమల చికెన్ సెంటర్ నిర్వాకులు కట్లకుంట్ల శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. మాంసపు ప్రియులకు అందుబాటులో ఉండేది చికెన్ అని రోజురోజుకు చికెన్ ధరలు ఏ విధంగా పెరిగిపోవడంతో చికన్ కొనేవారు కరువయ్యారన్నారు. రాబోయే రోజులో కూడా చికెన్ ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చికెన్ ధరలు నియంత్రణ ఉంటేనే తప్ప మా వ్యాపారం సాగదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళా సంఘాల రుణాల దోపిడీ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా సమైక్య సమ భావన సంఘాలు. మండలంలో 31 గ్రామ పంచాయతీలలో సుమారు 1230 సంఘాలు ఉన్నాయి. 60 సంఘాలు సరిగ్గా పని చేయడం లేదని ఏపీఎం శ్రీదేవి ఇచ్చిన సమాచారం మేరకు.మహిళల ఆర్థిక స్వాలంబన లక్ష్యంగా ఏర్పాటైన మహిళా సమాఖ్య సమ భావన సంఘం పేరుతో తీసుకున్న రుణాలను వి బి కే లు (విలేజ్ బేస్డ్ కమిటీ) అక్రమంగా వాడుకున్న ఘటనలు తెలుగులోకి వచ్చాయి. పేద మధ్యతరగతి మహిళలు జీవనోపాధి కోసం ప్రభుత్వం బ్యాంకులు మంజూరు చేసిన నిధులు లక్ష్యానికి విరుద్ధంగా ఖర్చు చేయడంపై మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘం పేరుతో మహిళలు సంతకాలు తీసుకుని రుణాలు పొందించిన విబికే సభ్యులు సొంత అవసరాలకు ఇతర అక్రమ ఖర్చులకు వాడుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. మహిళలకు స్వయం ఉపాధి చిన్న వ్యాపారాలు పశుపోషణ కుటీర పరిశ్రమలు ప్రారంభించేందుకు రుణాలు మంజూరు చేశారు అయితే ఆ రుణాలను విబికే సభ్యులు వ్యక్తిగత అవసరాలకు వాడుకొని, రుణాల వసూళ్ల సమయంలో అసలైన లబ్ధిదారు లైన మహిళాలపై ఒత్తిడి పెడుతున్నారు.సంఘం సభ్యురాలు ఋణం చేతికి రాకపోయినా తన పేరున ఋణం తీసుకున్నట్లుగా తీర్మానంలో వ్రాసి వడ్డీతో సహా చెల్లింపులు చేయాలని మహిళా సమాఖ్య వెలుగు సీసీల కు అసలు విషయం తెలిసినా తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఈ అక్రమ విషయాలపై ప్రశ్నించిన మహిళలను సంఘం నుండి తప్పిస్తామని భవిష్యత్తులో బ్యాంకు రుణాలు ఇప్పించమని బెదిరించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వి బి కే లు బహిరంగంగా దోచుకుంటూ మహిళలను అప్పుల ఊబిలోకి నడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సంబంధించిన అధికారులకు పలుమార్లు విన్నమించిన స్పందన లేదని, చూస్తాం చేస్తాం అనే జవాబులే తప్ప క్షేత్రస్థాయిలో చేసింది ఏమి లేదని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. అక్రమంగా వాడుకున్న రుణాలను వడ్డీతో సహా వసూలు చేసి బాధిత మహిళలకు న్యాయం చేయాలని, బాధ్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి విధుల నుంచి తొలగించాలని మహిళలు హెచ్చరిస్తున్నారు. విచారణ చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయని లేనిపక్షంలో భవిష్యత్తులో మహిళా సంఘాలు పూర్తిగా దెబ్బతింటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భక్తులకు మెరుగైన రవాణా సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన రవాణా సేవలను అందించాలని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ తెలిపారు. బుధవారం మేడారంలో జాతరను పురస్కరించుకుని ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజీ సూపర్ వైజర్లు, డిపో ఎంప్లాయి వెల్ఫేర్ కమిటీ సభ్యులతో రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మేడారంలో ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలను ఆర్ఎం పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సూపర్‌వైజర్లు, అధికారులు తమ అనుభవాలను సమీక్షలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ సూపర్‌వైజర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా, భక్తుల అవసరాలకు అనుగుణంగా బస్సులను ఆపరేట్ చేసేలా ప్రోత్సహించాలన్నారు. భక్తులు మెరుగైన సేవలు అందిస్తూ మేడారం జాతర విజయవంతం కావడంలో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, డిపో మేనేజర్లు, పర్సనల్ ఆఫీసర్ సంపత్, ట్రాఫిక్, గ్యారేజీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటి అండ్ విజిలెన్స్ అధికారి కోటాజీ, ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/రామన్నపేట** : సేంద్రియ సాగుచేసి పండించిన పంటలను తినడం ద్వారా ఆరోగ్యం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణారెడ్డి అన్నారు. రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామ పరిధిలోని జెల్ల రుక్కమ్మ వ్యవసాయ క్షేత్రంలో బుధవారం రామన్నపేట వలిగొండ రైతు ఉత్పత్తి ధరల కంపెనీ లిమిటెడ్ సహకారంతో మదర్ తెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ నార్కెట్ పల్లి వారి ఆధ్వర్యంలో సేంద్రియ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన సొంత భూమిలో కనీసం 10, 20 గుంటల లోనైనా, తన సొంత కుటుంబానికి సరిపడా వరి ధాన్యాన్ని, కూరగాయలను సేంద్రియ పద్ధతిలో పండించి వాడుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడబడుతుందని ఆయన తెలిపారు. క్రమక్రమంగా సేంద్రీయ వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు కోతలు పూర్తయిన తర్వాత వరి కొయ్యలను, పత్తి కట్టెలను తగులబెట్టకుండా కాంపోస్టు ఎరువుగా వాడుకోవాలన్నారు. భూమిలో కలియ దుండడం వల్ల ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా మొక్కలకు ఉపయోగపడే మిత్ర పురుగులు చనిపోతాయని, భూమి భూసాన్ని కోల్పోతుందని ఆయన తెలిపారు. చాలామంది రైతులు క్రిమి కీటకాలు చనిపోయి పంటలు బాగా పండుతాయి అని భ్రమ పడుతున్నారని ఇది వాస్తవం కాదన్నారు. కలియ దుండడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. సంస్థ ద్వారా అందించే సబ్సిడీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవగాహన సదస్సులో మండల వ్యవసాయ అధికారి అజిత్ అలీఖాన్, వలిగొండ ఎఫ్ఈఓ చైర్మన్ బాల సారి, డైరెక్టర్లు బి.ఆంజనేయులు, పగడాల వేణుగోపాల్, జై నరసింహ గన్నెబోయిన విజయ భాస్కర్, ముఖ్య సలహాదారులు ప్రియాంక, జె.రసింహ, రైతులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వందేండ్లయినా ప్రజాదరణ తగ్గని ఏకైక పార్టీ సిపిఐ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం** : స్వాతంత్రోద్యమం నుండి పురుడుపోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ వందేండ్లయినా ప్రజాధరణ తగ్గకుండా అజేయంగా నిలిచిందని, ప్రజా ఉద్యమాలతో భారత గడ్డపై మ రో నూరేండ్లయినా వన్నె తగ్గనీవబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. సిపిఐ శతవసంతాల ముగింపు సంధర్భంగా ఈ నెల 18న, ఖమ్మం పట్టణంలో జరుగనున్న బహిరంగసభ విజయవంతానికి చేపట్టన ప్రచార జాతా బుధవారం చుంచుపల్లి మండలం గౌతంపూర్ సింగరేణి ప్రాంతానికిచేరుకుంది. ప్రచార బృందానికి సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గౌతంపూర్ నుండి రుద్రంపూర్, రామవరం, కొత్తగూడెం పోస్టాఫీసు మీదుగా చుంచుపల్లి మండలం విద్యానగర్ బైపాస్ సెంటర్‌కు చేరుకొంది. ఈ సంధర్భంగా ప్రధాన సెంటర్‌లలో జరిగిన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ వందేండ్లుగా ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాల్లో మడమ తిప్పబోమని అదే సిపిఐకి బలమన్నారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అనేక చట్టాలు సిపిఐ సాధించిన పోరాట ఫలితాలే అన్నారు. జిల్లాలో భూ పోరాటాలకు నాంధీ పలికి పేదలకు గూడు కల్పించామన్నారు. తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూల మా లలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి వెం కటేశ్వర్లు, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, ఫహీం, వంగావెంకట్, వట్టికొండ మల్లిఖార్జునరావు, భూక్యా శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, పాటి మోహన్ రావు, కొత్తూరు రవి, సుధాకర్ పాల్గొన్నారు.

